Main tab page 5_23_Main tab page 5_23.qxd 6/12/2025 2:03 AM Page 1



## సంపన్నులు పి4లో భాగస్వాములై రాష్ట్రాభివృద్ధికి సహకరించాలి

**: ఒయాసిస్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట,జూన్11,ప్రభాతవార్త:**



ఆర్థికంగా ఉన్నత స్థానాలలో ఉన్నవారందరూ తమ సంపాదనతో ఎలాంటి ఆదరువు లేని పేదలను ఆదుకోవాలని, అప్పుడే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశపెట్టిన పి4కు సార్థకత చేకూరుతుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి, 10వ తరగతి ఫలితాలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన 20మంది పేద విద్యార్థులకు బుధవారం కెజె ఆసుపత్రి ఆవరణలో ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఒక్కొక్క విద్యార్థికి ఉపకారవేతనాలను రూ 5వేల వంతును ఉపకార వేతనాలు ప్రత్తిపాటి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి ఒయాసిస్ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రత్తిపాటి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచించే దాతలు. పేదల జీవితాలపై కూడా దృష్టి పెట్టాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పి4లో భాగస్వామ్యులై సమాజానికి మేలు చేయాలని తెలిపారు. డబ్బు, పలుకుబడి ఉన్నవారు పేదల ఉన్నతికి పాటుపడితే, సమాజం త్వరితగతిన వృద్ధి చెందుతుందని, తద్వారా వారు పరోక్షంగా రాష్ట్రాభివృద్ధికి పాటు బడినట్లే నని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యాశాఖా మంత్రి లోకేష్ చేపట్టిన షైనింగ్ స్టార్స్ ప్రోగ్రాంలో బాగంగా 10వ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందించడం సంతోషంగా ఉందని ప్రత్తిపాటి చెప్పారు. చిన్న వయసునుంచే విద్యార్థులు తమ లక్ష్యసాధన కోసం ప్రయత్నించాలని, సరైన ప్రణాళిక, మంచి ఆలోచనలతో, నిష్టాతులైన గురువుల మార్గదర్శకత్వంలో తాము అనుకున్నది సాధించాలని ప్రత్తిపాటి సూచించారు. ఈ ఉపకార వేతనాలు అందించడానికి ఆర్థికంగా సహాయం చేసిన కారుమంచి సరళాదేవి జ్ఞాపకార్థం ఆమె భర్త శివరావు, సభ్యులు బి సుబ్బారావు, టి బసవమ్మ, యండి కరీమా, డాక్టర్ ప్రఫుల్లాదేవి, విజయ, డాక్టర్ వై మధులత, జి సరోజని, ఎన్ సుబ్బాయమ్మ,డాక్టర్హిమబిందు, పి లక్ష్మీరాజ్యం, సిహెచ్ చైతన్య, కె పూర్ణచంద్రరావులను ప్రత్తిపాటి అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కరణం విజయలక్ష్మీ, డైరక్టర్లు కోలా విజయలక్ష్మీ, పి సంధ్య, సుమిత్ర,సలహాదారులు కందిమళ్ల నారాయణమూర్తి, మానం శ్రీనివాసరావు, కొండలరావు, కోటి సుబ్బారావు, పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాటిని కలిసిన బిఆర్ఐజి హెచ్‌యం నాగేశ్వరరావు

**చిలకలూరిపేట,జూన్11,ప్రభాతవార్త**



పట్టణంలోని పండరీపురంలో ఉన్న భారతరత్న ఇందిరాగాంధి మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడిగా బదిలీపై వచ్చిన గేరా నాగేశ్వరరావు బుధవారం ఎమ్మెల్యే ప్రత్తిపాటిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి బోకే అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు, లోక్‌సత్తా రాష్ట్ర నాయకుడు మాదాసు భానుప్రసాద్, పోపూరి లక్ష్మీ పాల్గొన్నారు.

## చిలకలూరిపేట బీసి సంక్షేమసంఘం అధ్యక్షులుగా తుర్లపాటి వెంకట నగేష్ ఎన్నిక

**చిలకలూరిపేట,జూన్11,ప్రభాతవార్త**



చిలకలూరిపేట బీసి సంక్షేమసంఘం నియోజకవర్గ అధ్యక్షులుగా తుర్లపాటి వెంకట నగేష్‌ను బుధవారం పట్టణంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జాతీయ బీసి సంక్షేమసంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దుల వెంకటకోటయ్య ఈ నియామక పత్రాన్ని నగేష్‌కు అందచేశారు. ఈ సందర్భంగా వెంకటకోటయ్య మాట్లాడుతూ జాతీయ బీసి సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేయాలని, అన్ని మండలాలలో, గ్రామాలలో త్వరలో కమిటీలు పూర్తిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా యువజన అధ్యక్షులు మాదాసు ఫృద్వీరాజ్‌సాయి, బిసి సంక్షేమసంఘం నాయకులు కొండ్రముట్ల నాగేశ్వరరావు, గుంజి బాజీ, రాచపూడి వెంకట్, సాయితేజ, చొప్పా వీరనారాయణ, నక్కా వెంకటేష్, గుంజి బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు విస్తృతంగా వాహనాల తనిఖీ : యంవిఐ కెఎల్‌రావు

**చిలకలూరిపేట,జూన్11,ప్రభాతవార్త**



జిల్లాలలో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన రోడ్డు భద్రతా కమిటిలో రోడ్డు ప్రమాదాలు గతంలో కన్నా అధికంగా జరుగుతున్న కారణంగా వాటిని నివారించడానికి రవాణాశాఖ, పోలీస్‌శాఖ సంయుక్తంగా వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించమని ఆదేశించారు. ఈ ఆదేశాల మేరకు బుధవారం చిలకలూరిపేట నుంచి నరసరావుపేట వెళ్లే రహదారిలో ఈ రెండు శాఖల అధికారులు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్, ట్యాక్స్ చెల్లించని, హెల్మెట్లు ధరించని ద్విచక్ర వాహనదారులపై కేసులు నమోదు చేశారు. 45 వాహనాలను తనిఖీ చేసి వాటిలో 12 వాహనాలపై కేసులు నమోదు చేశారు. కొన్ని వాహనాలను స్వాధీనం చేసుకొని వాటిని ఆర్‌టిసి డిపోలో ఉంచారు. అపరాధ రుసుము కింద రూ 49,450 రూపాయిలు వసూలు చేయటం జరిగిందని మోటార్ వాహనాల సహాయ తనిఖీ అధికారి కెఎల్‌రావు, ఆర్‌టిసి డియం ఎస్ రాంబాబు, పట్టణ పోలీసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజా హృదయాల్లో సినీ సంగీతానికి ప్రత్యేకస్థానం

**గుంటూరు కల్చరల్,జూన్ 11,ప్రభాతవార్త**




ప్రజాహృదయాల్లో తరగని ఆదరాభిమానానికి మారుపేరుగా సినీసంగీతం ప్రత్యేకస్థానం సంపాదించుకుందనటంలో సందేహం లేదని అవగాహన సంస్థ మనమూ పాడుదాం రండి కార్యక్రమంలో ప్రముఖ రంగస్థల నటుడు,సీనియర్ గాయకులు ఘనశ్యామాచార్యులు అన్నారు.స్థానిక అరండల్‌పేటలోని అవగాహన కార్యాలయంలో సినిమా పాటలు–నాడు–నేడు అన్న అంశంపై పాల్గొన్నవారు మాట్లాడారు.ప్రముఖ రంగ స్థల నటుటు,ఇంజనీర్,గాయకులు ఘనశ్యామాచార్యులు మాట్లాడుతూ మానసిక ఆవేదనను,భౌతికమైన శ్రమను మరిపించి ఆహ్లాదం కలిగించడం కోసమే కళారూపం పాట అని, పాటలవల్ల సామాజిక ప్రయోజనాలు అనేకం ఉన్నాయన్నారు. గాయనీ గాయకులు డేనియల్, గఫూర్, నారాయణరావు, రాధిక, దిలీప్, ప్రమీల, ఎస్.నారాయణయ్య, జెవిబి రాజులు అద్భుతంగా సినీగీతాలను ఆలాపించారు.

## సిపిఐ మహాసభలను జయప్రదం చేయండి

**బెల్లంకొండ, జూన్ 11 ప్రభాతవార్త**



మండల పరిధిలోని మన్యం సుల్తాన్‌పాలెం, రామాంజనేయపురంలో బుధవారం సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భైరపట్నం రామకృష్ణ, నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావులు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ మూడవసారి అధికారంలోకి వచ్చి పేద, బడుగు, బలహీన వర్గాల, కార్మిక, కర్షక, ఉద్యోగ, వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నారని మండిపడ్డారు. దేశ సంపదను తన మిత్రులైన అంబానీ గుజరాత్ పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారన్నారు. యువతకు రెండు కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని నిరుద్యోగ యువతను నరేంద్రమోడీ మోసం చేశారని మండిపడ్డారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కార్పోరేట్ పెట్టుబడిదారులకు దాసోహం అనేలా కార్మిక చట్టాలలో మార్పు చేయడానికి చూస్తుందని వాటిని కార్మిక సంఘాలన్నీ మరో విప్లవాత్మకమైన పోరాటానికి సిద్ధమై ప్రతిఘటించాలని కోరారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించకుండా రైతుల నడ్డి విరుస్తున్నారని ఆయన విమర్శించారు. రైతులు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నా కేంద్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదని ఆయన ఆరోపించారు. గత ఎన్నికల ముందు నరేంద్రమోడీ రైతుల వద్దకు వచ్చి ధర్నా చేస్తుంటే రైతుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చి క్షమాపణలు చెప్పి తీరి ఎన్నికల్లో గెలిచిన తర్వాత రైతులను నట్టేట ముంచాడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ మండల సిపిఐ కార్యదర్శి పి.వెంకట్రావు, ఎస్.కరీముల్లా, రామాంజనేయపురం శాఖ కార్యదర్శి శ్రీనివాసరావు, కుంభ వెంకట్రావు, గోపి రాజేష్, రామకృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలి: ఎమ్మెల్యే జూలకంటి

**మాచర్ల, జూన్ 11 ప్రభాతవార్త**



వెనుకబడిన పల్నాడులోని యువత ఆర్థిక చేయూతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మాచర్ల పట్టణం లోని నెహ్రూనగర్ తెదేపా కార్యాలయంలో సీడ్ ఏపీ ద్వారా నిర్వహించిన ఒక్కరోజు వర్క్ షాపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, స్వయం ఉపాధి అంశాలపై సీడ్ ఏపీ అందిస్తున్న నైపుణ్య శిక్షణ యువతకు వెన్నుదన్నుగా నిలుస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన్ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో యువతకు వివిధ రంగాలపై నైపుణ్య శిక్షణనిచ్చి, కచ్చితమైన ఉపాధి మార్గాలను చూపుతోందని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గం పరిధిలో అనుకూలమైన వ్యాపార, చిన్న పరిశ్రమల స్థాపన వంటి అంశాలపై ఉచితంగా శిక్షణ పొంది, బ్యాంకు రుణాల ద్వారా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం వ్యవసాయం, అనుబంధ రంగాలు, చిన్నతరహా పరిశ్రమల స్థాపన సంస్థలను నెలకొల్పేందుకు అనుకూలమైన శిక్షణ, సంబంధిత అనుమతి పత్రాలు, బ్యాంకు రుణాలు వంటి అనేక అంశాలను వర్క్‌షాపులో పాల్గొన్నవారికి నిపుణులు వివరించారు. ఈ కార్యక్రమంలో సీడ్ ఏపీ స్టేట్ మిషన్ మేనేజరు లక్ష్మీదేవి, సెంచ్యూరియన్ యూనివర్సిటీ డాక్టర్ సాయిరాం, ఫుడ్ ప్రాసెసింగ్ డీఆర్పీ శ్యాంప్రసాద్, మండల ఏపీఎం, మాచర్ల పట్టణ తెదేపా అధ్యక్షులు కొమెర దుర్గారావు, మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ షేక్ మదార్‌సాహెబ్, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ సిద్ధమ్మ యర్రాకుల, యెనుముల కేశవరెడ్డి, మద్దిగపు చినవెంకటరామిరెడ్డి, అలాగే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి విధ్వంసం నుంచి కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో వికాసం వైపు రాష్ట్రం పరుగులు : జనసేన రాష్ట్ర నాయకుడు పెంటేల బాలాజీ

**చిలకలూరిపేట,జూన్11,ప్రభాతవార్త**



ఏడాది కూటమి పాలనలో రాష్ట్రం విధ్వంసం నుంచి వికాసం వైపు పయనిస్తుందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. బుధవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రులు గర్వించేలా అమరావతి, జలసిరులు నింపేలా పోలవరం, జెట్‌స్పీడ్ అందుకున్న జాతీయ రహదారులు, అభివృద్ధికి నిచ్చెనల్లా ఫ్లైఓవర్లు, ఇలా ఏడాది కాలంఒ ఎన్నెన్నో పనులు పట్టాలెక్కి పురోగతితో సాగుతున్నాయని బాలాజీ వెల్లడించారు. సంక్షేమాభివృద్ధిలో కూటమి ప్రభుత్వం సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. వైసిపి చీకటి అధ్యాయానికి ముగింపు పలికి, సరికొత్త పాలన కాంక్షిస్తూ ప్రజలు కూటమి ప్రభుత్వానికి అధికారం అప్పగించారని బాలాజీ వెల్లడించారు. రాజధాని లేకుండా, పరిశ్రమలు, ఉద్యోగాలు లేకుండా, అభివృద్ధిని అడ్డుకున్న పాలనను ప్రజలు తిరస్కరించి 11 స్థానాలకే పరిమితం చేశారని గుర్తుచేశారు. పేదవాడు పట్టెడన్నం తినే అన్నక్యాంటిన్లను కూడా జగన్ ప్రభుత్వం మూసివేసిందని, కానీ నేటి కూటమి ప్రభుత్వం సంక్షేమం వైపు వెళుతూ మళ్లీ పథకాలకు ప్రాణం పోసేలా ఫించన్లను రూ 4వేలకు పెంచారని అన్నారు. సూపర్‌సిక్స్ పథకాల అమలుకు ప్రాధాన్యత ఇస్తున్న కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి 25కు పైగా నూతన పాలసీలను అమలులోకి తెచ్చారని అన్నారు. అన్ని వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా సవాళ్లను, కష్టాలను ఎదుర్కొని నిలబడి కూటమి ప్రభుత్వ భాగస్వామి పార్టీలు పాలన చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడు గర్వపడేలా, రాజధాని అమరావతి అని చాటేలా నిర్మాణం చేపడుతున్నారని బాలాజీ వివరించారు.

## రైతుల పంటల్లో సిరులు పండాలి : ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**విజయపురిసౌత్, జూన్ 11 ప్రభాతవార్త**



రైతుల పంటల్లో సిరులు పండాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం మాచర్ల మండలం అలుగు రాజుపల్లి గ్రామంలో నిర్వహించిన ఏరువాక పౌర్ణమి వేడుకల్లో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగలి చేతపట్టి పొలంలో అరక దున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి రైతుల పంటల్లో సిరులు పండాలన్నారు. ప్రభుత్వం వచ్చే నెలలో రైతులకు అన్నదాత సుఖీభవ అందజేస్తుందన్నారు. రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ వారిని ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటిస్తూ అధిక దిగుబడిని పొందాలన్నారు. రసాయనిక మందులతో పంటలకు నష్టం వాటిల్లుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టిపెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా యువనేత జూలకంటి అక్కిరెడ్డి, పంగులూరి పుల్లయ్య, తెదేపా మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్, గుండాల శ్రీను, సుధాకర్‌రెడ్డి, జల్లెల కొండలు, బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి, ఆడెపు కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 14న రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాతల దినోత్సవం

**నరసరావుపేట టౌన్, జూన్ 11 ప్రభాతవార్త**

రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 14న ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం తెలిపారు. స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సంస్థ అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశాల మేరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో రక్తదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. నాదెండ్ల మండల ఎంపిడివో కార్యాలయంలో 12వతేదీన, 13వతేదీన నరసరావుపేట, సత్తెనపల్లి పట్టణాలలో ఎస్‌బిఐ కార్యాలయాల్లో, 17వతేదీన ఎస్‌బిఐ మాచర్లలోనూ, 18వతేదీన గురజాలలోనూ, 19వ తేదీన చిలకలూరిపేటలోనూ రక్తదాన శిబిరాలు జరుగుతాయని ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మో హన్‌రెడ్డి తెలియజేశారు.

## నేటి నుంచి "విద్యార్థి మిత్ర కిట్" లు పంపిణీ

**గుంటూరు విద్య,జూన్ 11,ప్రభాతవార్త**

ఏపిలో ప్రభుత్వ స్కూళ్ళు పునఃప్రారంభమయ్యే రోజునే అనగా ఈనెల 12వ తేది నుంచే స్టూడెంట్లకు 'విద్యార్థి మిత్ర కిట్'లు అందించాలని ప్రభుత్వం స్పష్టంచేసింది. ఈనెల 20లోపు పంపిణీ పూర్తికావాలని హెచ్‌ఎమ్‌లకు సూచించింది. దీంతో అధికారులు ఇప్పటికే మండలాలకు వస్తువులను చేరవేశారు. యూనిఫామ్, బెల్ట్, నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్ ), బ్యాగ్, బూట్లు, సాక్సులు, డిక్షనరీ కిట్‌లో ఉంటాయి. ఒక్కో కిట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 2,279లు ఖర్చు చేస్తుంది.

## గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

**బాపట్ల,జూన్11,ప్రభాతవార్త:**



గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని ప్రతి స్కాన్ సెంటర్ యాజమాన్యం పిసిపి ఎన్ డి టి నిబంధనలు తప్పక పాటించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ అన్నారు. బుధవారం పి సి పి ఎన్ డి టి డిస్టిక్ లెవెల్ అడ్వైజరీ మరియు సబ్ డిస్టిక్ అడ్వైజరీ కమిటీ సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఏఎన్ఎం ఆశాలు గర్భవతులకు అవగాహన కల్పించాలన్నారు. ఆర్ఎంపి రిఫరల్ మీద ఎలాంటి స్కానింగ్ తీయరాదని ఆర్ఎంపీలు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలన్నారు. ఎలాంటి సూది మందులు సెలైన్లు ఎక్కించరాదన్నారు. ప్రతి స్కానింగ్ సెంటర్ తప్పక ఐదు సంవత్సరాలు ఒకసారి రెన్యువల్ చేయించుకోవాలని టీనేజ్ ప్రెగ్నెన్సీ గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని మొదట గర్భము ధరించిన వారికి కాన్పు అయిన తరువాత బిడ్డకు బిడ్డకు ఎడమ ఉండే లాగున తాత్కాలిక పద్ధతులు వాడే విధంగా వారికి అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ సమావేశంలో గైనకాలజిస్ట్ డాక్టర్ శాంతి వైష్ణవి ,పీడియాట్రిషన్ సౌధన్య ,డాక్టర్ బ్రహ్మం, డాక్టర్ లలిత రాజేశ్వరి, డాక్టర్ భూషణం, ఎన్జీవో మహమ్మద్ ఖాన్, ప్రసాదరావు ,డిపిఓ ప్రేమ పావని, డిప్యూటీ డెమో బి మరియమ్మ, హెచ్ ఈ అరుణ పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

**బాపట్ల,జూన్11,ప్రభాతవార్త:**



కూటమి ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని గత ప్రభుత్వంలో గ్రామాలను విస్మరించారని గ్రామాలలో ఒక్క సిమెంట్ రోడ్డు వెసిన దాఖలాలు లేవని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. బుధవారం బాపట్ల మండలం ఆసోదివారిపాలెం గ్రామంలో సిసి రోడ్‌ను ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ప్రతి హామీలను నెరవేరుస్తున్నారని సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా చూస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు కావూరి శ్రీనివాసరెడ్డి, తాసిల్దార్ సలీమా, ఎంపిడీఓ బాబురావు, ఈఒపి ఆర్.డి.శ్రీనివాసరావు, ఎఈ మోహన్ రావు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వ్యవసాయం ఒక యజ్ఞం

**పిట్టలవానిపాలెం,జూన్11,ప్రభాతవార్త:**



వ్యవసాయం ఒక యజ్ఞమని, వ్యవసాయ పనులు ప్రారంభానికి ముందు భూమి పూజ చేయడం అనాదిగా వస్తున్న ఆచారమని పొలాలల్లో దుక్కిదున్నడాన్ని ఏరువాక అంటారని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. బుధవారం మండల పరిదిలోని మంతెనవారిపాలెం గ్రామంలో ఏరువాక పౌర్ణమి కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి తల్లిని, వ్యవసాయ పనిముట్లను, పాడి పశువులను రైతులు పూజించి తమ పొలం పనులను ప్రారంభిస్తారన్నారు. రైతాంగం సేంద్రియ వ్యవసాయ పద్ధతులను ఆచరించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో వై. రామకృష్ణ,బాపట్ల జిల్లా వ్యవసాయ అధికారి జనమ్మ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి,బి. కృష్ణవేణి శాస్త్రవేత్త, ఎం. ఉష శాస్త్రవేత్త, వి. వాణిశ్రీ డిపిఎం, బి వేణుగోపాల్ డి ఏ హెచ్ ఓ. టి రత్నకుమారి, డిడిఏ, డి ఆర్ సి, ఎస్ కే అక్తర్ హుస్సేన్, ఏడిఏ, డి ఆర్ సి, వెంకటేశ్వరరావు పిట్టలవానిపాలెం తహసిల్దార్, ఏ లక్ష్మీ, ఏడిఏ, బాపట్ల, సి. హెచ్. సత్యానంద్, మండలవ్యవసాయ అధికారి పీవీపాలెం, తిరుమల రావు, చంద్ర శేఖర్, ఏఈఓలు,విఏఏలు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో అందరూ భాగస్వాములు అవ్వాలి : ప్రత్తిపాటి

**యడ్లపాడు, జూన్ 11, ప్రభాతవార్త**



గ్రామాభివృద్ధి విషయంలో గ్రామస్థులంతా ఒకేతాటిపై ఉండాలని, పార్టీలు, కుల, మతాలనే అభిప్రాయాలను పక్కనపెట్టాలని, ప్రతి ఒక్కరూ సంఘటితమై గ్రామాభివృద్ధికి కృషిచేయాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామంలో 16లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డు, డ్రైన్లను ఆయన బుధవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రసంగించారు. తదుపరి గ్రామస్థులు గ్రామాభివృద్ధిలో భాగంగా చేపట్టాల్సిన పనులపై చర్చించారు. అనంతరం ఎస్టీ కాలనీలో నాయకులు నిర్మించిన ఎస్టీ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరీముల్లా, జువ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, వీరారెడ్డి, చందు, గుర్రం నాగపూర్ణ చంద్రరావు, గట్టినేని రమేష్ వడ్డేపల్లి శంకరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ నాగూర్‌వలి, నర్సిరెడ్డి, ఎంపీడివో వి హేమలతాదేవి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది : మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,జూన్11,ప్రభాతవార్త:**



చేనేత, జౌళిశాఖ నుంచి చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలోని చేనేత కార్మికుల కోసం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో బాగంగా మినిక్లస్టర్‌లో రూ93లక్షల రూపాయిలు మంజూరు అయిందని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. కాగా బుధవారం చేతన జౌళిశాఖ అసిస్టెంట్ డైరక్టర్ ఉదయ్‌కుమార్ ప్రత్తిపాటిని మర్యాదపూర్వకంగా కలసి బోకే అందచేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న చేనేత కార్మికుల అభ్యున్నతి కోసం, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం విధివిధానాలు, దానికి సంబిందించిన అవగాహన సదస్సు నిర్వహించడం కోసం ప్రత్తిపాటితో ఆయన చర్చించారు. త్వరలో నియోజకవర్గంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసేలా చూడాలని ప్రత్తిపాటి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జనసేన ఇన్‌చార్జి తోట రాజారమేష్, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మదన్‌మోహన్, మద్దుమాల రవి, కందుల రమణ, గంజి శ్రీనివాసరావు, అవ్వారు రమేష్, మనోహర్, ఈవూరి బ్రహ్మనందం తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

**విజయపురిసౌత్, జూన్ 11 ప్రభాతవార్త**



మాచర్ల మండలం కొప్పునూరుకు చెందిన టీడీపీ సీనియర్ నేత గుండాల శ్రీను మాతృమూర్తి గుండాల రాములమ్మ (78) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి బుధవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటానని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా యువనేత జూలకంటి అక్కిరెడ్డి, పంగులూరి పుల్లయ్య, వజ్రంనాయక్, కంభంపాటి అనిల్‌కుమార్, మేకల వెంకటేశ్వర్లు, రామిశెట్టి వెంకటేశ్వర్లు, నెమలితోక అంజి తదితరులు పాల్గొన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 6/12/2025 2:01 AM Page 1



## రూ.99.9లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గల్లా మాధవి

**గుంటూరు క్రైమ్,జూన్ 11,ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాకతో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని ఎమ్మెల్యే గల్లా మాధవి తెలిపారు.బుధవారం 22,24 డివిజన్ల పరిధిలో గుంటూరు మెడికల్ క్లబ్ వద్ద నుండి మద్దుగుంట జంక్షన్ వరకు రూ.50లక్షలతో సెంటర్ డివైడర్ నిర్మాణం,అలాగే కృష్ణబాబు కాలనీలోని గద్దిలల్లు 5,6వ అడ్డరోడ్లలో రూ.49.90లక్షలతో సిసి రోడ్డు,సీసీ డ్రైన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఎన్డీయే కూటమి అధికారం చేపట్టిన సంవత్సర కాలంలోనే అనేక అభివృద్ధి పనులను చేపట్టిందని,ఎమ్మెల్యేగా తాను గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అనేక అభివృద్ధి పనులుచేపట్టానని,21వ డివిజన్ లో మీతోనే నేను - మీ వెంటే నేను కార్యక్రమం ద్వారా అనేకసార్లు డివిజన్‌లో పర్యటించి సమస్యలను గుర్తించి,వెంటనే నిధులు మంజూరు చేయించి పనులు చేపట్టానని,గత వైసీపీ పాలకులు ఈ నియోజకవర్గాన్ని ముఖ్యంగా శివారు ప్రాంతాలను నిర్లక్ష్యం చేసి సమస్యల కూపంగా మార్చారని మండిపడ్డారు.అదేవిధంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి గురువారం నాటికి ఏడాది అవుతున్న సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు గుంటూరు పశ్చిమలో భారీ విజయోత్సవ ర్యాలీని నిర్వహించనున్నామని,ఈ ర్యాలీలో ఎన్డీయే కూటమి నేతలు,ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కార్పొరేటర్ అడకా పద్మావతి,షేక్ నాగూర్,శ్రీరామ్ రాజేష్ ఆనంద్,షేక్ చిన్నమస్తాన్ వలి,ఆళ్ళహరి,చిన్నం శ్రీకాంత్,చింతకాయల సాయి,అప్పిశెట్టి రంగా,తుమ్మల నాగేశ్వరరావు,కంచర్ల సాంబశివరావు,షేక్ బుడే,నంది సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## మహాపూర్ణాహుతి తిరుప్పావడ సేవతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తం

**గుంటూరు కల్చరల్,జూన్ 11,ప్రభాతవార్త**





స్థానిక కృష్ణనగర్‌లోని శ్రీగోదా పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వర స్వామివారి 20వ వార్షిక బ్రహ్మోత్సవాలు ముగింపుగా ఆలయ నిర్వాహకులు ధనకుదరం శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం సుప్రభాత సేవ నిత్య పూజలతో ప్రారంభించి అర్చక బృందం వేదమంత్రాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో సుదర్శన మూల మంత్ర హోమం,మహాపూర్ణాహుతి నిర్వహించారు.అనంతరం అమ్మవార్ల అప్పగింతలు,వసంతోత్సవం,చక్రస్నానం వంటి అనేక కార్యక్రమాలు జరిగాయి.శ్రీవారికి తిరుప్పావడ సేవ అనంతరం విశేషంగా పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది.సాయంత్రం ధ్వజావరోహణం,గరుడ ప్రసాద వితరణ,ద్వాదశ ప్రదక్షిణాలు,ఋత్విక్ సన్మానం,వేదాశీర్వాదం,తీర్థ ప్రసాద గోష్టితో శ్రీగోదా పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి వారి 20వ వార్షిక బ్రహ్మోత్సవాలు పరిసమాప్తమైనాయి.ఈ సందర్భంగా కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్న ధనకుదరం వెంకట సత్యవైభవ్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడానికి సహకరించిన దాతలకు,భక్తులకు,వేద పండితులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## ఆంధ్రక్రైస్తవ కళాశాల విద్యార్థులకు ప్రతిభా పురస్కార్ షైనింగ్ స్టార్స్ అవార్డులు

**గుంటూరు విద్య,జూన్ 11,ప్రభాతవార్త**



ఆంధ్రక్రైస్తవ కళాశాలలో హెచ్ఈసి గ్రూపులో ఇంటర్ పూర్తిచేసిన మా విద్యార్థులు గోరంట్ల లిఖిత్ 950మార్కులు,షేక్ ఫారూఖ్ అబ్దుల్లా 831మార్కులు పొంది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించినటువంటి ప్రతిభా పురస్కారాలు అయినటువంటి "షైనింగ్ స్టార్" అవార్డులను గుంటూరు కలెక్టర్ చేతుల మీదుగా స్వీకరించడం జరిగింది.వీరికి రూ.20వేల నగదు,మెడల్,ప్రశంసా పత్రాన్ని ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొమ్మాలపాటి మోజెస్ వారివురిని అభినందించడం జరగింది.హెచ్ఈసీ గ్రూప్‌లో రాష్ట్రస్థాయిలో మంచి మార్కులను పొంది ప్రతిభా పురస్కారములను అందుకొనుట కళాశాలకే గర్వకారణం అని తెలియజేశారు.ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గురవయ్య కళాశాల,హిస్టరీ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ఎం.సిరిల్ కుమార్,హిస్టరీ అధ్యాపకులు ఎం.జాన్ న్యూటన్,పి.రాజేష్ లు పాల్గొన్నారు.విద్యార్థులను కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## సీనియర్ జర్నలిస్టు వ్యాఖ్యలు సమంజసంగా లేవు

**గుంటూరు విద్య,జూన్ 11,ప్రభాతవార్త**



ప్రస్తుతం రాష్ట్రంలోజరుగుతున్న రాజకీయ అలజడి ఏవైపుకు దారి తీస్తుందోనని,ప్రజలకు ఈ రాజకీయ నాయకులు ఏమి సందేశం ఇవ్వాలని ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నారో అర్థం కావడం లేదని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.పాండురంగ విఠల్ పేర్కొన్నారు.ఒక సీనియర్ జర్నలిస్టు సమాజానికి ఒక మంచి మార్గదర్శకుడిగా ఉండాల్సిన వ్యక్తి ఇటువంటి ప్రేలాపనలు చేయడం ఎంతవరకు సమంజసం అంటూ ఆయన ప్రశ్నించారు.అదే విధంగా ఒక పార్టీకి సంబంధించిన సీనియర్ నాయకుడు ఎటువంటి ప్రేలాపనలు చేస్తున్నారో ప్రజలకు అర్థమవుతుందని పేర్కొన్నారు.ఇదంతా చూసినట్లయితే ప్రజలకు రాజకీయ నాయకులంటే ఏహ్యాభావం కలిగే విధంగా ఉంటుందన్నారు.కావున రాబోయే కాలంలో ప్రజలే ఇటువంటి నాయకులను సమాజంలోకి రానివ్వకుండా తరిమికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.ఇకనైనా అన్ని పార్టీలకు సంబంధించిన నాయకులు గౌరవప్రదంగా మాట్లాడటం ద్వారా ప్రజల్లో రాజకీయాలంటే రాజకీయ నాయకులంటే ఏహ్యాభావం కలగకుండా ప్రవర్తించాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాండురంగ విఠల్ కోరారు.

## పేదల ద్రోహి జగన్ ..పేదల పెన్నిది చంద్రన్న

### -- ఏపిఐడిసి చైర్మన్ డేగల ప్రభాకర్

**గుంటూరు క్రైమ్,జూన్ 11,ప్రభాతవార్త :**



తొలి ఏడాదిలోనే 70శాతం హామీలు అమలు చేసిన ప్రభుత్వం ఎన్డీఏ తప్ప మరేది లేదని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్ అన్నారు.బుధవారం అర్బన్ టిడిపి కార్యాలయంలో చైర్మన్ ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడుతూ గత వైసీపి హయాంలో ఐదేళ్ళలో 10శాతం మాత్రమే హామీలుఅమలుచేసిన గత జగన్‌రెడ్డి ప్రభుత్వమని ఎద్దేవ చేశారు.గత వైసీపీ ప్రభుత్వం రూ.10లక్షల కోట్లు రుణభారం మోపిందని ఏడాదికి సుమారు రూ.60వేల కోట్లు వడ్డీ,అసలు చెల్లించాలని దీనికి తోడు రూ.1.40లక్షల కోట్లు బకాయిలు పెట్టి పోయారన్నారు.

రాష్ట్ర ఖజానా దివాళా తీసివున్న పరిస్థితుల్లో అధికారం చేపట్టిన చంద్రబాబు ప్రభుత్వం తన అనుభవం,ప్రతిష్ట,కఠోర కష్టంతో తొలి ఏడాదిలోనే 700లకు పైగా అభివృద్ధి,సంక్షేమ పథాకలు అమలుచేసిందన్నారు.నవరత్నాల్ని నవమోసాలు చేసి పేదలకు వెన్నుపోటు పొడిచిన వ్యక్తి జగన్ రెడ్డి లని మండిపడ్డారు.అమ్మఒడికి రూ.13వేలిచ్చి ...నాన్నబుడ్డిలో లక్ష రూపాయలు కొట్టేశారన్నారు.విషపూరిత మధ్యం పోసి లక్షలాది మంది ఆరోగ్యాలు పాడుచేశారని మండిపడ్డారు.రాష్ట్ర నిధుల నుండి రైతు భరోసాకు రూ.12,500లు ఇస్తానన్న హామీపై మాట తప్పి రూ.7,500లకే కోత కోశారని అన్నారు.డ్రైవర్‌కు రూ.10వేలిచ్చి డీజిల్,పెట్రోల్ జరిమానాలు పెంచి ఒక్కో డ్రైవర్ నుండి లక్ష వసూలు చేసుకున్నారన్నారు.ఇలా నవరత్నాలన్నీ నవమోసాలు చేసి పేదలకు వెన్నుపోటు పొడిచారన్నారు.సబ్‌ప్లాన్ నిధులు లక్షకోట్లు దారి మళ్ళించి స్వయం ఉపాధి పథకాలు రద్దు చేశారన్నారు.

## అధిక వడ్డీ రాయుళ్ళపై చర్యలు తీసుకోవాలి

**గుంటూరు విద్య,జూన్ 11,ప్రభాతవార్త**



అధికవడ్డీలకు డబ్బులు ఇచ్చి పేదల నడ్డి విరుస్తున్న వడ్డీ రాయుళ్ళపై తగిన చర్య తీసుకోవాలని బాధితులు బండారు నాగేశ్వరరావు ఎసీ ప్రి గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేసి అభ్యర్థించారు.ఈ సందర్భంగా బాధితుడు బండారు నాగేశ్వరరావు మాట్లాడుతూ వరసకు బంధువైన ఎడ్లపాడుకు చెందిన నా భార్య అక్క నుంచి కొంత డబ్బులు తీసుకున్నామని,ఆమె రూ.100కి రూ.10ల వడ్డీ వసూలు చేస్తూ మానసికంగా ఇబ్బంది పెట్టడమే కాకుండా,నోటికి వచ్చినట్లు బూతులు తిడుతూ పదిమందిలో అవమానానికి గురిచేసిందని ఆవేదన వ్యక్తంచేశారు.అప్పు తీరినప్పటికీ ప్రామిసరీ నోట్లు దగ్గర పెట్టుకొని ఇంకా నువ్వు రూ.10లక్షలు కట్టాలి నువ్వు కట్టకపోతే గుంటూరు రత్నగిరినగర్‌లో ఉన్న మీఇంటిని అక్రమిస్తామని,నీకు దిక్కున్న వాళ్ళకి చెప్పుకోమని బెదిరించడమే కాకుండా,భౌతికదాడికి పాల్పడి నా భార్యను అనరాని మాటలు వాళ్ళు అనడంతో ఆమె మనస్థాపానికి గురై,ఆత్మహత్య చేసుకుంటానని చెప్పి వెళ్ళిపోయిందని ఇంతవరకు ఆమె ఆచూకీ తెలియలేదని,నల్లపాడు పోలీస్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశామని ఎస్పీ ముందు బండారు నాగేశ్వరరావు వాపోయారు.అధికవడ్డీలతో నిరుపేదలమైన మా రక్తాన్ని పీల్చి,మా ఇంటిని ఆక్రమించాలనే దురుద్దేశ్యంతో నా భార్యను అసభ్యంగా బూతులు తిట్టి అవమానించి ఇంటి నుంచి వెళ్లిపోయేలా చేసిన సదరు వ్యక్తులపై తగిన చర్యలు గైకొనాలని,నా కుటుంబానికి తగిన రక్షణ కల్పించాలని బండారు నాగేశ్వరరావు జిల్లా ఎస్సీకి ఇచ్చిన వినతిపత్రంలో కోరారు.

## అసభ్య వ్యాఖ్యలను నిస్సందేహంగా ఖండించాల్సిందే

**గుంటూరు కల్చరల్,జూన్ 11,ప్రభాతవార్త**

రాజకీయ అవసరాల కోసం మహిళలను ఒక కవచంగా వాడుకోవడం రాజకీయాల్లో ఒక చౌకబారు ఎత్తుగడగా మారిందని ప్రధాన పాలకపార్టీలు అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలోఉన్నా అదే ఎత్తుగడలకు పాల్పడుతున్నాయని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.అవాంతరాలతో పదేళ్ల ఆలస్యంగా అడుగులేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి వేశ్యల రాజధానిగా మారిపోయిందని "సాక్షి లైవ్ షో" లో ప్రసారం కావడం తీవ్ర నిరసనలకు దారి తీసిందని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.ప్రధాన పార్టీల ఈ వ్యవహారంలో పరిపక్వతతో వ్యవహరించాలని వ్యూహ,ప్రతి వ్యూహాలను పక్కన బెట్టి తప్పులను దిద్దుకోవడం,చట్టబద్ధంగా వ్యవహరించడం జరగాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## విశ్వవిద్యాలయాలు సామాజిక విలువలను పెంచేందుకు కృషిచేయాలి

### - కొత్త సచ్చిదానందమూర్తి ఆశయాలను కొనసాగించాలి
### - ఏఎన్‌యులో ఆచార్య కొత్త సచ్చిదానంద మూర్తి విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ కొత్త మధుమూర్తి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్ 11,ప్రభాతవార్త :**



విశ్వవిద్యాలయాలు సామాజిక విలువలను పెంపొందించే తత్వ కేంద్రాలుగా వెలసిల్లాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కొత్త మధుమూర్తి అన్నారు.వర్సిటీలోని బుద్దిస్ట్ స్టడీస్ విభాగం వద్ద ఏర్పాటుచేసిన తత్వవేత్త,యుజిసి మాజీ చైర్మన్ ప్రొఫెసర్ కొత్త సచ్చిదానందమూర్తి కాంస్య విగ్రహాన్ని బుధవారం ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆచార్య మధుమూర్తి మాట్లాడుతూ గుంటూరు జిల్లాకు చెందిన పద్మవిభూషణ్ కొత్త సచ్చిదానందమూర్తి తత్వశాస్త్రంలో చేసిన కృషి,ప్రపంచ దేశంలోని పరిశోధకులు కూడా ఆకర్షించిందని తెలిపారు.ప్రధానం ఆయన విద్యారంగంలో విలువలను అభివృద్ధి చేయడానికి కృషి చేశారని తెలిపారు.తెలుగుజాతికి మణిపూసగా ఆచార్య కొత్త సచ్చిదానంద మూర్తి నిలవడంతోపాటు ప్రఖ్యాత తత్వశాస్త్రాచార్యుడు, ఆంధ్ర విశ్వకళా పరిషత్‌లో తత్వశాస్త్రాచార్యునిగా,శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఉపకులపతిగా విధులు నిర్వహించారని గుర్తు చేశారు.భారతీయ మరియు పాశ్చాత్య తత్వశాస్త్రాల గురించి లోతుగా అధ్యాయనం చేసి దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే ప్రముఖ తత్వవేత్తగా ప్రసిద్ధి చెందడం ఈ ప్రాంతానికి ఎంతో గర్వకారణమన్నారు.వర్సిటీ తాత్కాలిక విసి ఆచార్య కె.గంగాధరరావు మాట్లాడుతూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అభివృద్ధికై ఇతోధికంగా కృషిచేశారని,ఆయన కృషి వలన మహాయాన బౌద్ధ అధ్యాయన కేంద్రం ,శాస్త్రీయ సౌమ్యవాద కేంద్రాన్ని ఏర్పాటుచేశారన్నారు.తాత్కాలిక రెక్టార్ ఆచార్య రత్నషీలామణి మాట్లాడుతూ సచ్చిదానంద మూర్తి 14సంవత్సరాల వయసులోనే మొదటి పుస్తకమైన శ్రీమద్భగద్గీత సవ్యఖ్యానం నీ తెలుగులో ప్రచురించారు.ఆయన రచించినటువంటి పుస్తకాల్లో అద్వైత వేదాంత ,బుద్దిజం,వేదిక హ్యూమానిటిస్,నాగార్జున పుస్తకాలు ప్రముఖమైనవన్నారు.తాత్కాలిక రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం మాట్లాడుతూ వారి విగ్రహాన్ని విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని,నేటి విద్యార్థులు సచ్చిదానంద మూర్తి లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని విద్యాభ్యాసంలో వ్యక్తిగత జీవితంలో రాణించాలన్నారు.

ఆచార్య సచ్చిదానందమూర్తి తనయుడు ఆచార్య కొత్త రమేష్ మాట్లాడుతూ మా తండ్రి తాత్విక సిద్ధాంతాలు,ఉన్నత విద్యకోసం ఆయన చేసినటువంటి కృషి,ఆచరణ నాగార్జున విశ్వవిద్యాలయ అభివృద్ధిలో ఆయన వంతు కృషి చేయడం మాకుటుంబానికి ఎంతో సంతోషకరంగా ఉంది.ఈ రోజు నాగార్జున విశ్వవిద్యాలయంలో ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటుచేయడం మాకు మా కుటుంబ సభ్యులకు ఆనందదాయకం.

కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఈసి మెంబర్ ఆచార్య సుమంత్ కుమార్,ఆచార్య డి.రామకోటయ్య (పూర్వ ఉపకులపతి), ఆచార్య ఆర్ సాంబశివరావు(పూర్వ రిజిస్టర్),డాక్టర్ గద్ద మంగయ్య,ఆచార్య ఎం.రామకుమార్ రత్నం,ఆచార్య స్వరూపరాణి,ఆచార్య ఉదయ్‌కుమార్,ఆచార్య జె.సీతారామమ్మ, ఆచార్య సి.నరసింహారావు తదితరులు సచ్చిదానంద మూర్తి గురించి వారి యొక్క రచనలు మరియు వారి యొక్క కార్యనిర్వాహణ శైలిని కొనియాడారు.చివరిగా ఆచార్య ఎం.త్రిమూర్తి రావు సంచాలకులు,ఆచార్య కొత్త సచ్చిదానంద మూర్తి ఆధ్యాయన కేంద్రం,వందన సమర్పణ చేశారు. వివిధ కళాశాలల ప్రచార్యులు ఆచార్య సురేష్‌కుమార్,ఆచార్య వీరయ్య,ఆచార పాల్‌కుమార్,ఆచార్య సిద్దయ్య,డాక్టర్ డి.రవిశంకర్ రెడ్డి,విభాగాధిపతులు,విభాగాల ఆచార్యులు,ఆచార్య దివ్యతేజోమూర్తి, ఆచార్య వి.వేంకటేశ్వర్లు,ఆచార్య రామచంద్రన్,ఆచార్య రవికుమార్,ఆచార్య ఆర్.శివరామ్ ప్రసాద్,ఆచార్య పి.సుధాకర్,ఆచార్య వై.అశోక్‌కుమార్,ఆచార్య సుబ్బారావు,ఆచార్య కె.వెంకట్రావు, ఆచార్య తులసీదాస్,సీఈఏ శివప్రసాదరావు,ఏసిఈ వెంకటేశ్వర్లు,నోడల్ ఆఫీసర్ ప్రకాష్,రాధాకృష్ణ, కె.శ్రీనివాస్,వికాస కార్యదర్శి జై శ్రీనివాస్,డాక్టర్ ఎం.వేంకటరమణ,ఇంజనీర్ కుమార్ రాజా,డిఈ వెంకటేశ్వర్లు ,డాక్టర్ శశిధర్,డాక్టర్‌బాబు,పరిశోధనా విద్యార్థులు కోటి యాదవ్,డి.గుప్త, వి.నాగేశ్వరరావు, వీరంకి క్రాంతికుమార్, రమాకాంత్,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 12నుంచి శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి 10వ వార్షిక బ్రహ్మోత్సవాలు

**గుంటూరు కల్చరల్,జూన్ 11,ప్రభాతవార్త**



స్థానిక మల్లారెడ్డినగర్‌లోని శ్రీ విఘ్నేశ్వరస్వామి సహిత శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి,శ్రీవిద్యా సరస్వతి,పర్వతవర్థిని సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి వార్ల దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఎం.కే.ఆర్.అయ్యప్పస్వామి ఫౌండేషన్ చైర్మన్ మెట్టు కృష్ణారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో జూన్ 12నుంచి 16వ తేది వరకు వైభవంగా జరుగుతాయని ఆలయ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో తెలిపారు.ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఉదయం మహాగణపతి అభిషేకం,హోమం,శుక్రవారం పర్వతవర్థిని మరియు మాలికాపురోత్తమ్మ అభిషేకం,సాయంత్రం విశేష హోమాలు,శనివారం శ్రీ మహాలింగేశ్వరునికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,ఆదివారం శ్రీవిద్యాసరస్వతి,సుబ్రహ్మణ్య విశేషాభిషేకాలు,హోమాలు,సోమవారం శివపార్వతుల శాంతి కళ్యాణం,సాయంత్రం 4గంటలకు స్వామివారి శోభాయాత్ర,అయ్యప్ప పడిపూజ అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా అన్నదాన కమిటి చైర్మన్ గుంటూరు వేమారెడ్డి,కమిటీ సభ్యులు మాట్లాడుతూ భక్తులు విశేషంగా పాల్గొని స్వామి అమ్మవార్లను సేవించుకోవాలన్నారు.

## శ్రీదేశమ్మతల్లికి ప్రత్యేక పూజలు

**పెదకూరపాడు, జూన్ 11 ప్రభాతవార్త**



ఏరువాక పౌర్ణమి సందర్భంగా 75 తాళ్ళూరు గ్రామదేవత శ్రీదేశమ్మ తల్లికి బుధవారం శ్రీలలిత మహిళా కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాడి పంటలతో చల్లంగా చూడమ్మా, మమ్ములను దీవించమ్మ అంటూ శ్రీదేశమ్మతల్లికి పసుపు, కుంకుమ, పూలు, పండ్లు సమర్పించి చీరతో అలంకరించి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీలలిత సహస్రనామం, శ్రీఅన్నపూర్ణ స్తోత్రం, మణిద్వీ పవర్ణన పారాయణం చేశారు. ఉమ్మడి పొంగలి చేసి మహానివేదన, మహాహారతి సమర్పించారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కన్నా

**రాజుపాలెం, జూన్ 11 ప్రభాతవార్త**



మండలంలో పలు అభివృద్ధి పనులను బుధవారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. రాజుపాలెం మండల పరిషత్ కార్యాలయం దగ్గర రూ.8 కోట్లతో నూతనంగా నిర్మించిన సి.సి.రోడ్డు, గణపవరం గ్రామంలో కమ్యూనిటీ హాల్‌ను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదల ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్నారని మండల నాయకులందరూ సమిష్టి కృషితో ఆయన బాటలో నడవాలన్నారు. అభివృద్ధి కూటమి లక్ష్యమని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నెమలిపురి దుర్గేశ్వరరావు, ఎంపిడిఓ జి.వి.సత్యనారాయణ, డిప్యూటీ ఎంపిడిఓ పగడాల ముక్కంటి, ఎంఈవో మల్లికార్జున శర్మ, టిడిపి నాయకులు దరువూరి నాగేశ్వరరావు, అంచు నాగేశ్వరరావు, జనసేన నాయకులు తోట నరసయ్య, బత్తుల హనుమంతరావు, పల్లపాటి పెద్దిరాజు, సర్పంచ్ పులిబండ్ల అశోక్, సకినాల వలరాజు, పూజల వెంకటకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాయకత్వ లక్షణాలపై విద్యార్థులకు అవగాహన

**పెదకూరపాడు, (క్రోసూరు) జూన్ 11 ప్రభాతవార్త**



క్రోసూరు మండలంలోని స్థానిక లూథరన్ చర్చి ఆవరణలో బాలల పార్లమెంట్ పిల్లలకు నాయకత్వ లక్షణాలపై అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి క్రోసూరు మండల గుడ్‌షెఫర్డ్ స్కూల్ ఇన్‌ఛార్జి టి.లక్ష్మణ్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా ఇన్‌చార్జి తహశీల్దార్ శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకున్నట్లయితే సమాజంలో మంచి నాయకులుగా ఎదిగా సమాజంలో అభివృద్ధికి తోడ్పడతారన్నారు. నాయకులు బాధ్యతగా నమ్మకంగా నిజాయితీగా స్వార్థం లేకుండా అందరిని కలుపుకొని ముందుకు నడిపించినవాడు మంచి నాయకుడు అన్నారు. పిల్లలు కష్టపడి ఇష్టంగా చదివి సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ సంస్థ కోఆర్డినేటర్ సిస్టర్ యాంటో మాట్లాడుతూ ఈ బాలల పార్లమెంటులో పిల్లలే మంత్రులుగా ఉండి గ్రామ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఒక మంచి నూతన సమాజాన్ని నిర్మించాలన్నారు. ప్రతి నెల ఒక్కొక్క మంత్రి ఒక సమస్య మీద పని చేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడి సమజంలో మార్పు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. వెంకట్రావు, సంస్థ సిబ్బంది బత్తుల బాలు, పవన్‌కుమార్, బ్యుల, బాలమర్తి, క్రోసూరు గ్రామ బాలల పార్లమెంటు లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడాదిలోనే అభివృద్ధి వసంతం...

### --రూ.1.50కోట్లతో సీసి రోడ్లు,సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన
### --విధ్వంసం నుంచి వికాసం వైపు పయనిస్తున్నాం.
### --తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ నసీర్ అహ్మద్

**గుంటూరు తూర్పు,జూన్ 11,ప్రభాతవార్త**



రాష్ట్రంలో అభివృద్ధి వసంతం ఏడాది పూర్తయిందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ నసీర్ అహ్మద్ అన్నారు.బుధవారం తూర్పు నియోజకవర్గంలోని మంత్రివారి వీధి,రైలుపేట, బొంగరాలబీడు ప్రాంతాల్లో మేయర్ కోవెలమూడి నానితో కలసి రూ.1.50కోట్లతో సీసీ రోడ్లు,సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నజీర్ మాట్లాడుతూ కేవలం ఏడాదికాలంలోనే నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో సీసీరోడ్లు,సీసీ డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేశామన్నారు.ఇప్పటివరకు రూ.26కోట్లతో సిసి రోడ్లు,సిసి డ్రెయిన్లు,పైపు లైన్ల నిర్మాణం వంటి 102పనులు పూర్తి చేశామని వెల్లడించారు.రూ.27కోట్లతో 82పనులు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు.గత ఐదేళ్ళలో రాష్ట్రం విధ్వంసంగా మారిందని,కేవలం ఏడాది కాలంలోనే వికాసం వైపు పయనిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.తూర్పులో జాబ్‌మేళా ద్వారా 71మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని తెలిపారు.ఇదే కాకుండా నందవెలుగు బ్రిడ్జి,బిసి బాలుర హాస్టల్ వంటి నిర్మాణాలు పట్టాలెక్కించామని వెల్లడించారు.ప్రతిరోజు వార్డుల పర్యటన సందర్భంగా శానిటేషన్ మంచినీటి సరఫరా వంటి సమస్యలను తెలుసుకుంటున్నామని వీటిని వెంటనే పరిష్కారానికి చూస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

## వీధి వ్యాపారుల సంక్షేమానికి నగరపాలకసంస్థ కట్టుబడి ఉంది : కమీషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగరపాలక సంస్థ,జూన్ 11,ప్రభాతవార్త**

నగరంలోని వీధి వ్యాపారుల సంక్షేమానికి నగరపాలక సంస్థ కట్టుబడి ఉందని,వెండింగ్ కమిటీ ద్వారా త్వరలో నగరంలో స్ట్రీట్ వెండింగ్ జోన్ల గుర్తింపు జరుగుతుందని నగర కమీషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు.బుధవారం నగర కమీషనర్ చైర్మన్‌గా స్ట్రీట్ వెండింగ్ కమిటీ ప్రత్యేక సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ వెండింగ్ కమిటీ గురువారం నుంచి నగరంలో వీధి వ్యాపారుల కోసం గ్రీన్,ఎల్లో,రెడ్ జోన్ల ఏర్పాటుకు పరిశీలిస్తారన్నారు.ఇప్పటికే సచివాలయ కార్యదర్శుల ద్వారా వీధి వ్యాపారుల సమగ్ర సర్వే జరుగుతుందని,వారం రోజుల్లో జోన్ల ఏర్పాటుపై కమిటీ సూచనల మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తామన్నారు.వెండింగ్ కమిటీలో వీధి వ్యాపారులు, అధికారులు,ప్రజాప్రతినిధులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఉన్నారని అందరికి ఆమోదయోగ్యంగా ప్రాంతాలను జోన్లుగా ఏర్పాటు చేస్తామన్నారు.వెండింగ్ జోన్లకు అవసరమైన ప్రాంతాల్లో అంగీకారం తెలిపిన ప్రైవేటు స్థలాలనుకూడా అద్దె ప్రాతిపదికన తీసుకుంటామన్నారు.వార్డు సచివాలయాల వారీగా స్ట్రీట్ వెండర్ల సర్వే జరుగుతుందని,ఇంకా ఎవరైనా సర్వేలో కవర్ కాకుంటే సచివాలయంలో సంప్రదించాలని సూచించారు.సమావేశంలో డిప్యూటీ కమీషనర్లు డి.శ్రీనివాసరావు,టి.వెంకట కృష్ణయ్య,సిటీ ప్లానర్ రాంబాబు,ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు,సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం,పిఓ రామారావు,వెండింగ్ కమిటీ సభ్యులు,కార్పొరేటర్లు బొడ్డుపల్లి స్మిత పద్మజ, ఈరంటి వరప్రసాద్,షేక్ మీరావలి,ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



Main tab page 62_Main tab page 62.qxd 6/12/2025 2:02 AM Page 1



## సాక్షిపై చర్యలు తీసుకొని నిందులను అరెస్ట్ చేయాలని టిడిపి మహిళల ఫిర్యాదు

**ఎ కొండూరు, జూన్ 11, ప్రభాతవార్త :**



నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని సృష్టికర్త సిఎం చంద్రబాబు పునర్నిర్మిస్తున్న తెలుగు ప్రజల కలల రాజధాని అమరావతి దేవతల రాజదానిని సాక్షి టివి ఛానల్లో చేసిన వేశ్యల రాజదాని అంటూ లైవ్ డిబేట్‌లో ప్రస్తావించడం అమరావతి మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయాలనే జగన్ రాజకీయ కుట్రలో భాగమేనని తిరువూరు నియోజక టిడిపి మహిళ ప్రధాన కార్యదర్శి ఎ కొండూరు మాజీ సర్పంచ్ బలుమూరి నాగపద్మ తీవ్రంగా విమర్శించారు. జగన్‌రెడ్డి హయాంలో అమరావతి రాజధాని నిర్మాణం ఏ మాత్రం ఇష్టం లేదని అందువల్లే మూడు రాజధానుల పల్లకీని బోయవాడిలా 5 సంవత్సరాలు మోస్తూ కాలం వెళ్లదీసి ప్రజా రాజధాని అమరావతిని విధ్వంసం చేసిన ఘనుడు జగన్‌రెడ్డి అని నాగపద్మ ఘాటుగా ఎద్దేవా చేశారు. ఒక పక్క రాష్ట్రానికి రాజధాని నిర్మాణం కోసం సిఎం చంద్రబాబు కేంద్రంలో ప్రధాని హోం మంత్రి అమిత్‌షాలను తరచూ కలుసుకుని ఎపికి స్వంత రాజధాని నిర్మాణం చేయాలనే సిఎం ధృఢ సంకల్పంతో పనిచేస్తూ మరోపక్క పరిశ్రమల ఏర్పాటు కోసం పారిశ్రామిక వేత్తలను రప్పించి పెట్టుబడులు రాబట్టడం చంద్రబాబు రాజకీయ చాణుక్యుడి పరిపాలనకు నిదర్శనమని నాగపద్మ పేర్కొన్నారు. ఇకనైనా అమరావతి వేశ్యల రాజధానిగా ప్రస్తావించిన యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావును అరెస్ట్ చేసిన పోలీసులు వివిఆర్ కృష్ణారావును వెంటనే అరెస్ట్ చేసి సాక్షి మీడియాను మూయించాలని అలాగే మాజీ సిఎం జగన్ సాక్షి అధిపతి భారతిరెడ్డి తెలుగు ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పి తెలుగుజాతి ఉన్నతిని నవ్యాంధ్రప్రదేశ్ తెలుగు మహిళల ప్రతిష్టను కాపాడాలని టిడిపి మహిళ నేత బలుమూరి నాగపద్మ పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు ఎ కొండూరు పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు అందచేశారు.

## నూతన తహశీల్దార్‌గా కె లక్ష్మి బాధ్యతల స్వీకారం..

**ఎ కొండూరు, జూన్ 11, ప్రభాతవార్త :**



ఎ కొండూరు మండల తహశీల్దార్‌గా ఎట్టకేలకు కె.లక్ష్మిని ప్రభుత్వం నియమించింది. తిరువూరు తహశీల్దార్‌గా పనిచేస్తున్న లక్ష్మిని రెగ్యులర్ తహశీల్దార్‌గా నియమించడంతో గత 4 నెలల నుండి డిప్యూటీ తహశీల్దార్ యు.రాజ్‌కుమార్ ఇన్‌చార్జ్ తహశీల్దార్‌గా పనిచేశారు. నూతన తహశీల్దార్‌గా బుధవారం బాధ్యతలు స్వీకరించిన కె.లక్ష్మి ఉదయం బాధ్యతలు చేపట్టాక తిరువూరు ఆర్డీవో కె.మాధురిని మర్యాదపూర్వకంగా కలిసేందుకు మధ్యాహ్నం నుండి తిరువూరు వెళ్లారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ లక్ష్మిని డిటి యు.రాజ్‌కుమార్, ఆర్ఐ దివ్య ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ విఆర్వోలు ఎఆర్ఎలు కలిసి మేడమ్‌ను అభినందించారు.

## సైడ్ డ్రైన్‌లు లేక వర్షపు నీటినిల్వతో ఎన్‌హెచ్-30పై ప్రయాణీకుల బేజార్..

### - పట్టించుకోని అధికారులు

**ఎ కొండూరు, జూన్ 11, ప్రభాతవార్త :**



ఇబ్రహీంపట్నం మైలవరం ఎ కొండూరు తిరువూరు జగదల్‌పూర్ జాతీయ రహదారి-30పై ఎన్టీఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు సెంటర్‌లో జాతీయ రహదారిపై సైడ్ డ్రైన్‌లు లేక వర్షపు నీరు రహదారి ఇరుప్రక్కల నిలిచిపోవడంతో ప్రతిసారి ప్రయాణీకులు వర్షాకాలంలో అవస్థలు పడుతున్నారు. ఈ జాతీయ రహదారిపై చీమలపాడు కృష్ణారావుపాలెం, ఎ కొండూరు కంభంపాడు గ్రామాల్లో సైడ్ డ్రైన్‌లు లేక వర్షపు నీరు పారుదల లేక రోడ్డు మార్జిన్‌పై నిలిచిపోవడంతో రహదారిపై ఎదురెదురుగా వెళ్లే వాహనాలు ముఖ్యంగా ద్విచక్ర వాహనాల చోదకులు సైడ్ ఇచ్చే ప్రయత్నంలో ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ జాతీయ రహదారిపై ఎన్‌హెచ్-30 అధికారులు ఏర్పాటు చేసిన ఐరన్‌బస్ షెల్టర్లు గ్రామాలకు ప్రజలకు దూరంగా ఉండడంతో బస్‌షెల్టర్లు ఉన్నా ఉపయోగం శూన్యంగా ఉంది. ఇకనుంచైనా ఈ జాతీయ రహదారి-30పై సైడ్ రడైన్‌లు నిర్మించి వరద నీరు సైడ్ మార్జిన్‌లలో నిల్వ లేకుండా తొలగించాలని అలాగే పారిశుధ్యం ఇంకా ఇతర నిర్వహణ సక్రమంగా నిర్వహించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు జిల్లా కలెక్టర్‌కు ఎన్‌హెచ్-30 ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.

## విద్యావిధానంలో సిఎం చంద్రబాబు లోకేష్‌బాబుల విప్లవాత్మకమైన మార్పులు.. ఎమ్మెల్యే కొలికపూడి వెల్లడి

**ఎ కొండూరు, జూన్ 11, ప్రభాతవార్త :**



రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం పేద విద్యార్థినీ విద్యార్థుల విద్యాభివృద్ధి వారి భవిష్యత్ కోసం సిఎం చంద్రబాబు మంత్రి లోకేష్‌బాబు ఎంతో కృషి చేస్తున్నారని ఎన్‌టిఆర్ ఇజల్లా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండల కేంద్రం ఎ కొండూరులోని కస్తూర్భాగాంధి బాలికల విద్యాలయంలో రూ.1.60 కోటి నిధులతో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులకు డార్మిటరీల్లో ఎమ్మెల్యే శ్రీనివాసరావు చీఫ్ గెస్ట్‌గా పాల్గొని బుధవారం శంఖుస్థాపన చేశారు. రాష్ట్ర సిఎం చంద్రబాబు మంత్రి లోకేష్‌బాబు విద్యావిధానంలో ఎన్నో సంస్కరణలు తెచ్చి పేద విద్యార్థినీ విద్యార్థులు ధనిక వర్గాల విద్యార్థులతో సమానంగా కార్పోరేట్ స్థాయిలో విద్యనందించేందుకు గురుకుల పాఠశాలలు కెజిబివి గిరిజన సంక్షేమ పాఠశాలలు స్థాపించి వారి భవిష్యత్‌కు విద్యాభివృద్ధి ద్వారా బాగా రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించి భవిష్యత్ బంగారుబాట వేసుకుని జీవితాలు ఉజ్వల భవిష్యత్‌లో ఉండాలనే ప్రభుత్వ ధృఢ సంకల్పమని విద్యార్థిని విద్యార్థులకు సన్నబియ్యం అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే శ్రీనివాస్ తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎపిసి సమగ్ర మహేశ్వరరావు, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఎం శ్యామల సిబ్బంది మండల టిడిపి అధ్యక్షుడు జి.కృష్ణారెడ్డి, వాసం మునియ్య రాష్ట్ర మాదిగ కార్పోరేషన్ డైరెక్టర్ సర్పంచ్ బొల్లెపోగు చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల బస్‌పాస్‌లు శనివారం జారీ

**ఎ కొండూరు, జూన్ 11, ప్రభాతవార్త :**

ఎపిఎస్‌ఆర్‌టిసి తిరువూరు డిపోలో గురు శుక్రవారాలు విద్యార్థుల స్కూల్ బస్‌పాస్‌లు జారీచేయడంలేదని డిఎం ఎ సుబ్రహ్మణ్యం తెలిపారు. విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌లను శనివారం తిరువూరు డిపోలో మైలవరం బస్టాండ్‌లో సిబ్బంది జారీ చేస్తారని ఈ అసౌకర్యాన్ని విద్యార్థులు గమనించి యథావిధిగా శనివారం తిరువూరు మైలవరం ఆర్టీసి డిపో కేంద్రాలకు వెళ్లి ఉచిత బస్‌పాస్‌లు పొందాలని డిపో మేనేజర్ ఎ సుబ్రహ్మణ్యం తెలిపారు.

## చీరలపై నలభైశాతం తగ్గింపు అందిస్తున్న తనైరా

**విజయవాడ, జూన్ 11, ప్రభాతవార్త :**

దేశవ్యాప్తంగా మొదటిసారి చీరలు, రెడిటువేర్ ఎసెంబుల్స్, అస్టిచ్ట్ కుర్తా సెట్లు, పండుగ లెహంగాల పై 40శాతం వరకు తగ్గింపు ధరలతో అందిస్తున్నట్లు టాటా ఉత్పత్తి అయిన తనైరా ఛీఫ్ సేల్స్ మార్కెటింగ్ ఆఫీసర్ సోంప్రభ కుమార్‌సింగ్ తెలిపారు. ఈ మేరకు విజయవాడలోని తమ షోరూంలో కూడా పండుగ సీజన్ ప్రారంభవేళ ఈ సేల్‌సీజన్ ప్రారంభించడం ద్వారా తమ వినియోగదారులకు ప్రామాణిక ఉత్పత్తులను తగ్గింపుతో అందిస్తామన్నారు.

## ఆశీర్వాద్ మసాలాకు హీరో నాని టెక్ క్యాంపైన్

**విజయవాడ, జూన్ 11, ప్రభాతవార్త :**

ఆధునిక టెక్నాలజి, సినిమాటిక్ మాయాజాలం, వినియోగదారులు పాల్గొనడాన్ని ఒకచోట చేర్చే ఆకర్షణీయమైన డిజిటల్ అనుభవాన్ని ఏపి తెలంగాణల్లో తమ బ్రాండ్ అంబాసిడర్ హీరో నాని టెక్ క్యాంపెయిన్ ద్వారా అందిస్తామని ఐటిసి ఆశీర్వాద్ మసాలా ప్రతినిథులు తెలిపారు. దమ్ము మీదే, స్టార్ మీరే కాంపెయిన్లో హీరో నానికి కోస్టార్‌గా మారడానికి యూజర్లు తమకిష్టమైన భాషలో తమ పోస్టర్‌కోసం ఎంచుకుని సెల్ఫీభాగస్వామ్యం చేయడం ద్వారా వ్యక్తిగత పోస్టర్‌తో నానీతో తమను ప్రదర్శించుకోవచ్చన్నారు.

## కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత

**తెనాలి, జూన్ 10 (ప్రభాతవార్త)**

పదవ తరగతి మరియు 12వ తరగతి పరీక్ష ఫలితాలలో కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ శ్రీకాంత్ తెలియజేశారు. అదే విధంగా ఇంటర్మీడియట్ సర్వే విద్యార్థులకు అడ్మిషన్లు జరుగుతున్నాయని పూర్తి వివరముల కొరకు జగ్గడిగుంటపాలెం లోని కేంద్రీయ విద్యాలయంలో సంప్రదించగలరని ఆయన తెలియజేశారు.

## విజయవాడ కార్పొరేషన్‌కు వసీం బేగ్ ట్రాన్స్‌ఫర్

### - నేడు బాధ్యతలు స్వీకరించనున్న వైనం

**విజయవాడ కార్పొరేషన్,జూన్ 11,ప్రభాతవార్త**



ప్రస్తుతం నందిగామలో టిపిఓగా పనిచేస్తున్న వసీం బేగ్‌ను విజయవాడ కార్పొరేషన్‌కు బదిలీ చేస్తూ డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఉత్తర్వులు జారీ చేసింది. నేడు ఆయన విజయవాడ కార్పొరేషన్‌లో టిపిఓగా పదవీ బాధ్యతలను స్వీకరించనున్నారు.సాధారణ బదిలీలలో భాగంగా ప్రభుత్వం ఈ బదిలీను చేసినట్లు తెలియవచ్చింది. వసీం బేగ్ తిరిగి విజయవాడ కార్పొరేషన్‌కు బదిలీ అవ్వడం పట్ల పలువురు ఉద్యోగులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## నగరం పరిధిలో కార్పొరేషన్‌లో శంఖుస్థాపనలు

**విజయవాడ కార్పొరేషన్,జూన్ 11,ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనలో ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా 11 జూన్ 2025న రాష్ట్ర వ్యాప్తంగా శంఖుస్థాపనలు,ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్వర్యంలో నగరం లోని మూడు నియోజక వర్గాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. సెంట్రల్,పశ్చిమ,తూర్పు నియోజక వర్గాలో ్లని పలు ప్రాంతాలో ్ల రూ.1,184 లక్షలకు పైగా విలువ గల మొత్తం 33 అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు ప్రారంభోత్స వాలు ఘనంగా నిర్వహించారు. సెంట్రల్ నియోజకవర్గం లోని భానునగర్,మధురానగర్, దేవినగర్,వినాయకనగర్,గుణదల వంటి ప్రాంతాల్లో నీటి సరఫరా పైపులు,ఫీడర్ రోడ్డు,హాట్ మిక్స్ రోడ్డు,డ్రైనేజీలు,ఎంప్లాయిస్ లే అవుట్ ప్రాంతాల్లో రబ్బిస్ రోడ్ల నిర్మాణాలు,సుమారు రూ.836 లక్షల విలువైన ఈ పనులు ప్రజల జీవన నాణ్యతను మెరుగుపర్చే దిశగా అనేక మార్గాల్లో ప్రయోజనాలు కల్పించనున్నాయి. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజక వర్గం ఎంఎల్ఏ బోండా ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లోని సుమారు 73 లక్షల 52వ డివిజన్ ప్రాంతంలో పాత పైపుల మార్పులు,కొత్త హెచ్‌డిపిఇ,జిఐ వాటర్ పైపులైన్లు,43వ డివిజన్‌లోని హెచ్‌బి కాలనీలో కళ్యాణమండపం సమీపంలో ప్రహరీగోడ నిర్మాణం చేపట్టారు. ఈ పనులకు మూడున్నర కోట్ల రూపాయల ఖర్చు మంజూరు అయ్యాయి. తూర్పు నియోజక వర్గంలో గద్దె రామ్మోహనరావు శంఖుస్థాపనలు జరిపిన పనుల్లో కృష్ణలంక,శ్రీనివాసనగర్,భారతీనగర్ వంటి ప్రాంతాల్లో కొత్త సీసీ రోడ్ల నిర్మాణం,పార్కు ప్రాంతాల అభివృద్ధి,బిల్డింగ్ నిర్మాణం తదితరాలున్నాయి.న ఈ పనుల కోసం మొత్తం 248 లక్షల వ్యయం అంచనా వేశారు. ఈ కార్యక్రమాల్లో గొరిపర్తి నామేశ్వరరావు,పెద్ది అన్నారావు,కేశనం భవన్నారాయణ,వేముల దుర్గారావు,వేములపల్లి రంగారావు,కొర్రా అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి...చీఫ్‌విప్ జీ.వీ

**ఈపూరు,జూన్11,ప్రభాతవార్త**



కూటమి ప్రభుత ్వం రైతుల పక్షపాతి అని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనే యులు అన్నారు. బుధవారం మండలకేంద్రమైన ఈపూరు గ్రామంలో ఏరువాక పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా చీఫ్‌విప్ జీ.వీ,డిసిసిబి ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావులు పాల్గొని ఎద్దులను పూజించి,నాగలితో దుక్కి దున్ని వ్యవసాయ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. వ్యవసాయాభివృద్ధి, రైతుల ఆదాయం రెట్టింపు చేసేందుకు సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయబోతున్నామని పేర్కొన్నారు. వైకాపా ఐదేళ్ళ పాలనలో రాష్ట్రంలో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించకపోవడం వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని జగన్‌ను విమర్శించారు. ప్రస్తుతం కూటమి పాలనలో రైతులకు అన్ని విధాలుగా మేలు చేసే విధంగా భూసార పరీక్షలు, కౌలు రైతులకు భూమి హక్కు పత్రాలు, వ్యవసాయ రుణాలు, సబ్సిడీపై యంత్ర పరికరాలు అందిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## వినుకొండ పట్టణంలో రహదారుల ఇష్టారాజ్య ఆక్రమణలు..

### నిత్యం ట్రాఫిక్ సమస్యతో సతమతం - ఉదాశీనంగా వ్యవహరిస్తున్న అధికారులు

**వినుకొండ,జూన్11,ప్రభాతవార్త**



పట్టణంలోని ఏనుగుపాలెం రోడ్డు నందు గల ఆర్అండ్‌బి రహదారులు ఆక్రమణలకు గురౌతున్నాయి. తమను అడిగేవారు లేరని ఇష్టారాజ్యంగా రహదారి మార్జిన్‌లను ఆక్రమించి రేకుల షెడ్లు నిర్మించుకొని ప్రైవేటు అవసరాలకు వినియోగించుకుంటున్నారు. దీంతో రహదారికి ఇరువైపులా కుచించుకుపోయి ఇరుగ్గా మారుతున్నారు. నిత్యం ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమై ప్రయాణీకులు,వాహనదారులు,పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లు ఇరుగ్గా ఉండటం వల్ల పెద్ద పెద్ద వాహనాలు ఎదురెదురుగా వచ్చిన సమయాల్లో తప్పుకునే అవకాశం లేకపోవడం వల్ల ప్రమాదాలు సైతం జరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని రహదారుల ఆక్రమణలు తొలగించాలని ఇటీవల ఎమ్మెల్యే జీ.వీ అధికారులను ఆదేశించారు. రోడ్ల ఆక్రమణలు జరగకుండా చూడాలని రోడ్ల విస్తరణకు వ్యాపారులు, ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు. అయినప్పటికీ కొందరు అక్రమార్కులు యథేచ్ఛగా ఆక్రమణలకు పాల్పడుతూ ప్రజలకు ఇబ ్బందులు సృష్టిస్తున్నారు. పట్టణంలోని మరికొన్ని ప్రాంతాల్లో కూడా ఇటువంటి ఆక్రమణలు ఎక్కువగానే ఉండటంతో అక్కడ కూడా ఇలాంటి ఇబ ్బందులే తరచూ సంభవిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యం,ఉదాశీనత కారణంగానే ఆక్రమణలకు అడ్డుకట్ట పడటం లేదని ప్రజలు అంటున్నారు. అధికారులు తక్షణమే స్పందించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని లేదంటే ముున్ముందు రోజుల్లో సమస్య జఠిలమయ్యే ప్రమాదం ఉందని వాపోతున్నారు.

## ఘనంగా ఏరువాక పౌర్ణమి..

**వినుకొండ,జూన్11,ప్రభాతవార్త:**

ఏరువాక పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని శ్రీనివాసనగర్ నందు గల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. మధ్యాహ్నం 12 గంటలకు శ్రీవారికి తిరుప్పావడ సేవా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షులు రెడ్డి బంగారయ్య, సెక్రటరీ అచ్యుత కృష్ణ సుబ్బారావు, కోశాధికారి కాళ్ల రామకోటేశ్వరరావు, కమిటీ సభ్యులు గుడిపాటి కోటేశ్వరరావు, కొత్తమాస్ పెద్దరాములు తదితరులు పాల్గొని స్వామివారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.



## భూసార పరీక్షలు ఆధారంగా ఎరువులను సమతుల్యంగా వాడుకోవాలి

### -ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సౌజన్యలక్ష్మీ

**కొల్లిపర,జూన్ 11 ప్రభాతవార్త**



రైతులు భూసార పరీక్షలు ఆధారంగా ఎరువులను సమతుల్యంగా వాడుకోవాలని ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సౌజన్యలక్ష్మీ అన్నారు.బుధవారం మండల పరిధిలోని మున్నంగిలో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు రానున్న ఖరీఫ్‌పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించి తగిన సూచనలు..సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా సౌభాగ్యలక్ష్మీ మాట్లాడుతూ మొక్కజొన్న చొప్పను తగల బెట్టకుండా కలియ దున్నటం వలన భూసారాన్ని పెంచుకోవచ్చన్నారు.సేంద్రియ ఎరువులు ద్వారా కూడా రైతులు భూసారాన్ని పెంచుకోవాలన్నారు.మాగాణీలో పిల్లి పెసర,జనుము,జీలుగ వంటి విత్తనాలను చల్లి వ్యవసాయాధికారి సూచనలు,సలహాలు మేరకు కలియదున్ని భూమికి తగిన పోషకాలు అందించాలన్నారు.అదే విధంగా ఎకరానికి 4 టన్నుల పశువుల ఎరువును వేయటం వలన భూమి యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. పశువులు ఎరువును వేయటం ద్వారా సూక్ష్మధాతులు లోపాన్ని కూడా నివారించుకోవచ్చున్నారు.ఆనంతరం రైతులకు శాస్త్రవేత్తలు భూసార కిట్‌లను పంపిణీ చేసారు.సదస్సులో శాస్త్రవేత్త డాక్టర్ శివశంకర్,పశువైద్యాధికారి జయశ్రీ వ్యవసాయాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ క్యాంపులను ప్రజలు సద్వినియోగించుకోవాలి

### - మండల వైద్యాధికారి నీహ

**కొల్లిపర,జూన్ 11 ప్రభాతవార్త**



మెడికల్ క్యాంపులను ప్రజలు సద్వినియోగించుకోవాలని మండల వైద్యాధికారి నీహ అన్నారు.బుధవారం మండల పరిధిలోని వల్లభాపురంలో వైద్యాధికారులు ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ క్యాంపు నిర్వహించారు.ఈ సందర్భంగా నీహ మాట్లాడుతూ వేసవికాలంలో గర్భిణీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.బీపీ,షుగర్ వ్యాధిగ్రస్తులు వైద్యుల సలహాల మేరకు మందులు వాడుకోవాలన్నారు.దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ప్రతి నెల తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు.కార్యక్రమంలో ఎమ్ఎల్‌హెచ్‌సీ సరళ,డీఈవో బొమ్ము కోటిరెడ్డి,ఆషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమకాలీన ప్రముఖులను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

**తెనాలి, జూన్ 11, ప్రభాతవార్త**



సమకాలీన సమాజంలో పలు రంగాలలో విశేష కృషి చేసిన వారి కృషిని తెలుసుకుని, వారి స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ అన్నారు. స్థానిక ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాలలోని కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ఉదయం జరిగిన సాహిత్య బాటసారి శారదా స్మృతి శకలాలు పుస్తకావిష్కరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు వివేక విద్యా సంస్థల డైరెక్టర్ రావిపాటి వీరనారాయణ అధ్యక్షత వహించారు. డాక్టర్ శివశంకర్ మాట్లాడుతూ రచయిత నటరాజన్ శారద సాహిత్యం నేటి సమాజానికి అవసరమని అన్నారు. శారద కలం పేరుతో చేసిన రచనలలో నటరాజన్ స్త్రీలు పడుతున్న బాధలను అద్భుతంగా చిత్రీకరించారు. అటువంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు సాగాలి. సెల్‌ఫోన్‌లో రకరకాల రీల్స్ చూడటం వల్ల మనలోని నిజమైన కరుణ, ప్రేమ అదృశ్యమౌతున్నాయని శివశంకర్ ఆవేదన చెందారు. సాహిత్య బాటసారి శారద స్మృతి శకలాలు, పుస్తకాన్ని ఆవిష్కరించిన అరసం జాతీయ అధ్యక్షుడు, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తమిళనాడులోని పుదుక్కోటలో జన్మించిన శారద తెనాలి వచ్చి హోటల్ కార్మికుడిగా పనిచేస్తూ తెలుగు నేర్చుకొని సాహితీ దిగ్గజంగా ఎదిగారని అన్నారు. జనసాహితీ మాసపత్రిక సంపాదకుడు కొత్తపల్లి రవిబాబు మాట్లాడుతూ మన సంస్కృతీ సంప్రదాయాలను యువత అవగాహన చేసుకోవాలంటే మన సమకాలీకులైన రచయితలు, కళాకారులు, గొప్పవారి గురించి తెలుసుకోని ఉన్నతస్థాయికి చేరుకునే మార్గం అన్వేషించాలన్నారు. అరసం జిల్లా అధ్యక్షులు చెరుకుమల్లి సింగారావు స్వాగతం పల్కిన ఈ సభలో అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్, ఏఎస్ఎన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొలసాని రామ్‌చంద్, ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి, ఉమా రాజశేఖర్, నటరాజన్ శారద కుమార్తె శారద, కుమారులు సుబ్రహ్మణ్యం, రాధాకృష్ణమూర్తి, ఆలూరి భుజంగరావు కుమార్తె ఉషారాణి తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో ముత్తేవి రవీంద్రనాథ్, మొవ్వా సత్యనారాయణ, ప్రొఫెసర్ లలితానంద ప్రసాద్, కళారత్న కాటూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బాలికా విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత: చీఫ్‌విప్ జీ.వీ

**ఈపూరు,జూన్11,ప్రభాతవార్త:**



మండలకేంద్రమైన ఈపూరు గ్రామంలోని కస్తూర్భాగాంధీ బాలికల పాఠశాల నందు అదనపు వసతి గృహ నిర్మాణానికి ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ, డిసిసిబి ఛైర్మన్ మక్కెనతో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర ్భంగా జీ.వీ మాట్లాడుతూ బాలికా విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రభుత్వం కలి ్పస్తున్న సదుపాయాలను, సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు అభ్యసించి మంచి స్థాయికి చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ మక్కెన, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో క్రికెట్ బెట్టింగ్, గంజాయి వ్యాపారాలను అరికట్టాలి : ఎంఐఎం

**నరసరావుపేట క్రైం, జూన్ 11 ప్రభాతవార్త**

జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో పెరుగుతున్న క్రికెట్ బెట్టింగ్, గంజాయి వ్యాపారాలను అరికట్టాలని ఎంఐఎం పట్టణ అధ్యక్షులు షేక్.మౌలాలి బుధవారం అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల జరిగిన ఐపిఎల్ మ్యాచ్‌లో మధ్యతరగతి కుటుంబాలు లక్షల రూపాయలు అప్పులపాలైనట్లు తెలిపారు. క్రికెట్‌పై ఉన్న మక్కువతోనే యువత బెట్టింగ్‌లకు దిగుతున్నారని తెలిపారు. అధిక వడ్డీలకు క్రికెట్ బూకీలు డబ్బులు ఇప్పించి వారి జీవితాలను నాశనం చేస్తున్నారని తెలిపారు. దీంతో పాటు మద్యం, గంజాయి వంటి వెసనాలకు బానిసలుగా మారుతున్నారని తెలిపారు. జిల్లా అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మౌలాలి కోరారు.

## వినుకొండ పట్టణాన్ని మోడ్రన్‌గా తీర్చిదిద్దుతాం.. చీఫ్‌విప్ జీ.వీ

**వినుకొండ,జూన్11,ప్రభాతవార్త**



వినుకొండ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి మోడ్రన్‌గా తీర్చిదిద్దుతామని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని జూనియర్ కాలేజి మైదానం నందు నూతన వాకింగ్ ట్రాక్,జిమ్ ఏర్పాటు నిర్మాణ పనులకు జీ.వీ, డిసిసిబి ఛైర్మన్ మక్కెనతో కలిసి బుధవారం శంకుస్థాపన నిర్వహించారు. అలాగే శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో 5చోట్ల ఆధునిక బస్ షెల్టర్ల నిర్మాణానికి శంకుస్థాపన చేవారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ వైకాపా ఐదేళ్ళ రాక్షస పాలనలో వినుకొండ పట్టణంలో అభివృద్ధి ఏ మాత్రం జరగలేదన్నారు. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారాయన్నారు. పట్టణ తాగునీటి సమస్య పరిష్కారం కోసం తెచ్చిన నిధులను అప్పటి వైకాపా ఎమ్మెల్యే దుర్వినియోగం చేశారని విమర్శించారు. సొంత అవసరాలకు మున్సిపల్ నిధులను ఇష్టారాజ్యంగా వాడుకుని అభివృద్ధి కుంటుబరిచారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో వినుకొండ పట్టణ అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు, మున్సిపల్ మంత్రి సానుకూలంగా నిధులు మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు. పట్టణంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ మక్కెన, మున్సిపల్ కమీషనర్ సుభాష్‌చంద్రబోస్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

